VISALAANDHRA Phone No. 75301

ఉదయం

Regd No. H/VJ/47

విశాలాంధ్ర

204734

బెంగాల్ బ్యాంక్స్

బి. వై. పరశురామ్ & కో.,
హైదరాబాద్. A.P.

కె. యస్. ఎ. కార్పొరేషన్, 24/38 పున్నమ్మతోట. విజయవాడ-10

సంపుటి 23 సంచిక 293 | విజయవాడ 20-1-74 ఆదివారం | 6 పేజీలు 18 పైసలు

అభివృద్ధి కార్యక్రమాలకు రు. 100 కోట్లు ప్రత్యేక సాయం

పట్టాన్నత పథకం క్రింద యివ్వడానికి కేంద్రం హామీ యిచ్చినట్లు శ్రీ బసిరెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 19

ఆరు సూత్రాల పథకం క్రింద అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికిగాను రాష్ట్రానికి రు. 100 కోట్లు ప్రత్యేక సహాయం యిస్తానని కేంద్రం హామీ యిచ్చిందని ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమల శాఖామంత్రి శ్రీ పి బసిరెడ్డి నేడు ప్రకటించారు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆంధ్ర ప్రదేశ్ సెంటర్ 38వవార్షిక సాధారణ సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ బసిరెడ్డి పై విషయం ప్రకటించారు

విపరీతంగా వనరులు ఉన్నప్పటికీ ముడి ఎదార్థాలు విరివిగా లభ్యమౌతున్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా వెనుకబడి ఉండటం వల్ల ఆయన విచారాన్ని వ్యక్తపరిచారు ఈ రు. 100 కోట్ల పెద్ద మొత్తాన్ని రాష్ట్ర పారిశ్రామికీకరణకు ఖర్చు పెడతామని ఆయన చెప్పారు

రాష్ట్రాన్ని త్వరితంగా పారిశ్రామికీకరణ చేయడానికి తక్షణ మె చర్యలు తీసుకోకపోతే రాష్ట్రంలో పెద్ద అసంతృప్తి చెల్లుతుందని, ముఖ్యంగా విద్యావంతులైన వ్రజల్లో అసంతృప్తి చెల్లవచ్చు అని ఎడుర్కోవలసి ఉంటుందని శ్రీ బసిరెడ్డి అన్నారు రాష్ట్రం పారిశ్రామికంగా వెనుకబడి ఉండడం వల్ల, రాష్ట్రంలో ఆర్థిక ప్రగతి మందగించడం తో అసంతృప్తికి కారణమని ఆయన అన్నారు వనరులన్నిటినీ ఉపయోగించుకొని పారిశ్రామికాభివృద్ధికి ఎంతవరకూ కృషి చేయగలమో అంత కృషినీ, చెమటోడ్చి చేయవలసిన అవసరం ఎంతైన ఉందని ఆయన అన్నారు.

5 వ సంవత్సర ప్రణాళికలో పారిశ్రామికాభివృద్ధికిగాను రాష్ట్రానికి కేటాయించిన 5 67 కోట్లలో కోతపడింది ?కోట్లకుదింపబడుతుందని శ్రీ బసిరెడ్డి విచారం వ్యక్తపరిచారు తగిన అలవెన్సులు లభించకుండాపూర్తి కేటాయింపు అభ్యర్థనలు చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

మన దేశంలో కష్టం నిష్ఫలం లేకుండా జీవించాలనీ, సులభంగా డబ్బు సంపాదించెయ్యాలన్న యావలో పడటం చాలా దురదృష్టకరమైన విషయమని అన్నారు

ఉన్నత విద్యా సంస్థలు సమాజంలో ప్రత్యేక హోదాన్నీ పొందుతున్న వర్గానికి చెందినవారైనప్పటికీ, డాక్టర్లు, ఇంజనీర్లు కూడా సులభంగా డబ్బు సంపాదించెయ్యాలన్న యావలో పడటం చాలా దురదృష్టకరమైన విషయమని ఆయనఅన్నారు

ఈ మన స్వార్థత్వంవల్ల యింత పెద్దఎత్తున అవినీతి వ్రబలిపోయిందని, ఈ దోరణికి స్వస్తి పలికితేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆంధ్ర ప్రదేశ్ సెంటర్ చైర్మన్ శ్రీ హెచ్. ఎస్. శేషగిరిరావు కూడా ప్రసంగించారు

బహుగుణచే నామినేషన్ దాఖలు

అలహాబాదు, జనవరి 19

ఉత్తరప్రదేశ్ కానన వభక బాలా బియోగ జనవర్గం నుండి పోటీ చేయడానికి ముఖ్యమంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ నేడు నామినేషన్ దాఖలు చేశారు.

122 మందిచే నామినేషన్ల దాఖలు

వివిధ వియోజక వర్గాలలో యింతవరకు 122 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు.

ఇదిలోగతం

"అన్ని రాష్ట్రాల్లోనూ ఒకేసారి అల్లర్లు జరక్కుండా వుండటం మన అదృష్టం."

రాజాజీ ప్రభృతుల మృతికి సంతాపం

ఉభయ శాసన సభలలో

హైదరాబాద్, జనవరి 19

రాజాజీ ప్రభృతుల మృతికి ఉభయ శాసనసభలు నేడు సంతాపం ప్రకటిస్తూ తీర్మానాలను ఆమోదించాయి

రాజాజీ, మాజీ మంత్రులు కాశాని వెంకటరత్నం, ఎ. బిరామిరెడ్డి, ఎ. రామస్వామి ప్రభృతులమృతికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శాసనసభలో సంతాప తీర్మానాలను ప్రవేశపెట్టారు. తీర్మానాల ఆమోదం అనంతరం రెండు నిముషాల మౌనం పాటించారు.

ముగ్గురు శాసనసభ్యులు, మరో 6 గురు గురు మాజీ శాసనసభ్యులు, రాయలసీమకు చెందిన ప్రముఖులు శ్రీ కజ్జూరి సుబ్బారావు మృతికి గూడా సభ సంతాపం తెలియచేస్తూ తీర్మానాలను ఆమోదించింది.

శాసనమండలిలో

హైదరాబాద్, జనవరి 19

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఈ రోజు సంతాప తీర్మానాలను ఆమోదించిన అనంతరం సోమవారానికి వాయిదాపడింది

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఉపన ఇరిగేషన్ మంత్రి శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు సంతాప తీర్మానాలను ప్రవేశపెట్టారు

శ్రీ రాజగోపాలాచారి, కాశాని వెంకటరత్నం, సెరం సత్యనారాయణ, శ్రీమతి భారతీ దేవి సంగం, ఎ యల్. నారాయణ, బవుటిపల్లి హనుమంతరెడ్డి మృతికి సంతాప సూచకంగా సభలో 2 నిముషాలు మౌనం పాటించారు.

కమ్యూనిస్టునేత నాయుకుడు శ్రీ వై. వి కృష్ణారావు, గుంటూరు బాదయ్య, సింగరాజు రామకృష్ణయ్య, కొండా పార్వతిదేవి, లోటేటి కనకరత్నం, నివర్తి వెంకటసుబ్బయ్య జూపూడి యజ్ఞనారాయణ ప్రభృతులు ప్రసంగించారు

శాసనమండలి అధ్యక్షులు శ్రీ టి. రామస్వామి గూడా సంతాపం తెలియచ్చారు.

వై. వి. కె ప్రసంగం

కాశాని వెంకటరత్నం మృతికి సంతాపం తెలిపే సందర్భంగా శాసనసభ్య సభ్యులు శ్రీ యజ్ఞనారాయణ, కాంగ్రెసు సభ్యులు శ్రీ చింతమనేని భావయ్యదొరలు మరికొందరు దేవ్వాలు ఆందోళన గురించి ప్రస్తావించారు. దీనివల్ల కమ్యూనిస్టుసభ్యులు శ్రీ వై వి కృష్ణారావు విచారం ప్రకటించారు. సంతాపం వ్యక్తం చేసేవరకే సభ్యులు పరిమితమై రాజకీయాలలోకి పోకుండా ఉండే బాగుండేది. విన్నాభిప్రాయంగల అంశాలు ప్రస్తావించకుండా ఉండవలసింది. కాని సాసనూటాతోపాటు సభ్యుల అభిప్రాయాలు కూడా తొడిందారు. అందువల్ల మామూలు వర్తకికి కాస్త దూరంగా మాట్లాడాల్సి వస్తుంది అందుకు బాధపడుతున్నాను

డిసెంబర్ 21 వతేదీనాడు నేను కొన్ని వాస్తవాలు చెప్పాల్సి ఉంది అరోజు కృష్ణాజిల్లా, గుంటూరు, గోదావరి జిల్లాల నుండి రాష్ట్ర ఎమ్మెల్యేలను బందరుప్పుడు, పేలాలు వెట్టువగా వచ్చాడు. విజయవాడ దుట్టుంట్ల పెద్ద యిర్రిరంగం అయిపోయింది. మనం ప్రజాస్వామ్య పద్ధతులు మర్చిపోయి పాసిస్టు పద్ధతుల్లోకి వెళ్తేదేశం ఏమైపోతుంది? అ ఆదేదనను అణచుకోలేక యీమాట ఎంతో బాధతో చెప్పాల్సివచ్చింది" అన్నారు

ఈ విషయంపై మాట్లాడేందుకుముందు ప్రసంగించిన సభ్యులకు సభాధ్యక్షుడు అవకాశం ఇవ్వకుండా ఉండే, కూడా ఈ విషయం ప్రస్తావించే అగత్యం ఉండేదికాదని శ్రీ కృష్ణారావు స్పష్టం చేశారు.

పంచదార ఫ్యాక్టరీల జాతీయానికి డిమాండ్

అనకాపల్లి, జనవరి 19

పంచదార ఫ్యాక్టరీలను జాతీయం చేయాలని స్థానిక చెరకు ఉత్పత్తిదార్ల సంఘం డిమాండ్ చేసింది

సహకార రంగంలో వున్న పంచదార ఫ్యాక్టరీలు యివ్వడానికి సిద్ధపడిన ధరమైత్రైనేటు ఫ్యాక్టరీలు యివ్వ దానికి పరాకరిస్తున్న దృష్ట్యా రాష్ట్రంలో కనీసధార ఫ్యాక్టరీలను జాతీయం చేయవలసిన సమయం ఆసన్నమైందని రాష్ట్ర చెరకు ఉత్పత్తిదార్ల సంఘం కార్యదర్శి శ్రీ భానవారి నేడిక్కడ అన్నారు.

బోడవరం సహకార పంచదార ఫ్యాక్టరీకి నెందిన చెరకు ఉత్పత్తిదార్ల మహాసభను ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు

రస్తాయనిక ఎరువులు సరఫరా చేయాలని పంచదార ఫ్యాక్టరీలను డిమాండ్ చేయాలని కూడా ఆయన అన్నారు

మహాసభకు శ్రీ వెంకట్రాపాలేశం అధ్యక్షత వహించారు.

స్థానిక సంఘ కార్యదర్శి శ్రీ రామనాయుడు కార్యదర్శి నివేదిక సమర్పించారు శ్రీయుతులు దాడి జగ్గారావు, అప్పలనాయుడు ప్రసంగించారు

ఉమ్మడి దరరు 1.0 లు చెల్లించాలనీ, పంచదార ఫ్యాక్టరీలను జాతీయం చేయాలనీ మహాసభ తీర్మానంలో డిమాండ్ చేసింది.

843 మంది పాక్ యుద్ధ ఖైదీల తరలింపు

అంబాలా, జనవరి 18

భారతదేశం నేడు వాఘా చెక్‌పోస్టు నుండి 843 మంది పాక్ యుద్ధ ఖైదీలను తరలించింది. వీరిలో 68 మంది అధికారులు వున్నారు.

బ్యాంక్ దోపిడిచేసిన నక్సలైట్ల నిర్బంధం

హైదరాబాద్, జనవరి 19

నల్గొండజిల్లా నడిగూడెం గ్రామంలో నక్సలైటుగా చెప్పబడుతున్న 7 గురు స్టేట్‌బ్యాంక్‌ను దోపిడిచేసి 4 వేల రూపాయలు దోచుకున్నారని యు. యన్. ఐ. విలేకరి వ్రాస్తున్నారు.

కాల్పులు జరిపి తరువాత డబ్బు దోచుకున్నారని ఈ విలేకరి వ్రాస్తున్నాడు డబ్బున్న రూములు చేతి బాంబులు ఉపయోగించి తెరవాలని గ్రామస్తులను భయకంపితులను జేయడానికి ప్రాకర్షను ఉపయోగించారని కూడా తెలియచేస్తున్నారు.

అయితే గ్రామస్తులు వారిని మూడు కిలోమీటర్లు వెంబడించి పట్టుకున్నారు మొత్తం డబ్బు, నాలుగు రివాల్వర్లు 2 కత్తులు, 10 తూటాలు స్వాధీనం చేసుకున్నారు.

సీనియర్ పోలీసు అధికారులు ఆ గ్రామానికి వెళ్ళారు

కాల్పుల్లోగాయపడిన కానిస్టేబుల్, స్యూన్, పైపైనును ఇన్కం హాస్పిటల్‌లో చేర్చారు

నక్సలైట్లను పట్టుకొన్న గ్రామస్తులకు 10 వేల రూపాయలు బహుమతి యిస్తామని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు ప్రకటించారు

కీసింగర్ రహస్య పత్రాల చోరీ

అమెరికా పై న్యాయాధికారణచే

వాషింగ్టన్, జనవరి 18

1971 లో అధ్యక్షుడు నిక్సన్ ప్రధాన సహాయదారుగా ఉన్న హెన్రీ కీసింగర్ నుండి కొన్ని రహస్యదౌత్యపత్రాలను తానుకాజేసిన మాట నిజమే అని అమెరికా నౌకా సాయుధ దళాల అదివరకు అడ్మిరల్ థామస్ నేడిక్కడ వెల్లడించారు

అయితే కీసింగర్ కార్యకలాపాలపై పెంటగన్ అధికారులు గూడచారి తర్యాలు చేశారన్న విషయాన్ని మాత్రం ఆయన అంగీకరించలేదు

అమెరికా టెలివిజన్‌కు యిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పై విషయం తెలిపారు

కీసింగర్ అధ్యక్షుని ప్రధాన సంహాదారుగానూ, జాతీయ భద్రతా వ్యవహారాల సహాదారుగానూ వ్యవహరిస్తున్న సమయంలో జాతీయ భద్రతా వ్యవహారాల మండలి ఆఫీసు కార్యదర్శిగా ఎనిచేస్తున్న రెడ్‌ఫోర్డ్ అనే పై నికోద్యోగి ద్వారా తాను కీసింగర్‌కు చెందిన రహస్య పత్రాలను కాజేశానని చెప్పాడు

టేపులపై దర్యాప్తుకు జడ్జి సిరికా సూచన

వాషింగ్టన్, జనవరి 19

వాటర్‌గేట్ కుంభకోణానికి సంబంధించిన వైట్ హౌస్ టేపు రికార్డులపై సమగ్ర దర్యాప్తును ఉత్తరువు విచ్చేయవలసిందిగా జడ్జి జాన్ సిరికా నేడిక్కడ వాటర్‌గేట్ స్పెషల్ ప్రాసిక్యూటర్ లెవాల్‌స్కీవారి కోరారు

ఆయన ప్రస్తుతానికి టేపు రికార్డుల కేసును వాయిదావేసి పై విధంగా కోరారు

ఒక టేపురికార్డును 18½ నిముషాలసేపు చెరపవేసిన ఘటనను ప్రస్తావిస్తూ ఒక వ్యక్తి కాని లేక కొంతమంది వ్యక్తులు కాని ఈ విషయాన్ని పట్టవ్యరిలేకంగా ప్రవర్తించి వల్ల ఎత్తివేయడానికి దాదాపు అన్నాయని జడ్జి సిరికా కోర్టులో ప్రకటించారు.

అంతర్జాతీయ ద్రవ్య నిధి సమావేశం ముగింపు

సభ్యుల మధ్య అభిప్రాయ భేదాలు

రోమ్, జనవరి 18

వారం రోజుల నుంచి యిక్కడ జరుగుతున్న అంతర్జాతీయ ద్రవ్య నిధి ఆర్థిక మంత్రుల సమావేశం నేటితో ముగిసింది.

వర్చల్లో పాల్గొన్న ప్రతినిధులు నూతన సంక్షోభానికి సంబంధించి ఎలాంటి అంగీకారానికి రాలేకపోయారు కాని నూతన ద్రవ్య విధానాన్ని రూపొందించడానికి తర్యాత తీసుకోవలసిన ఆవశ్యకతపై అంగీకారానికి వచ్చారు

ద్రవ్య విధానాన్ని సంస్కరించడానికి ముందు అరబ్ నూనె ధరలను తగ్గించవలసిన అవసరం వున్నదని అమెరికా, ఎత్తిచూపగా పశ్చిమ ఆర్థిక మంత్రులు గట్టిగా కోరగా, మరి కొన్ని దేశాల ఆర్థిక మంత్రులు ముందు ద్రవ్య విధానాన్ని తక్షణమే సరిచేయాలని పట్టుబట్టారు.

ప్రస్తుత ద్రవ్య విధానాన్ని సంస్కరించడానికి అవసరమైన నిర్ణయాలు తీసుకునేందుకుగాను 20 మంది ఆర్థిక మంత్రులతో ఒక కమిటీని నియమించడానికి సమావేశంలో నిర్ణయించారు

వివిధ అంశాలను పరిశీలించి నిర్ణయాలు తీసుకునే అధికారం ఈ కమిటీకి వుంటుంది.

రాష్ట్రంలోని పలుపట్టణాల్లో ప్రదర్శనలు, బహిరంగ సభలు

ప్రగతిశీల విధానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ

కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన

విజయవాడ జనవరి 18

భూ సంస్కరణలను వెంటనే అమలు పరచాలని, నియ్యం టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవాలని, వట్టిబద్ధ రేషనింగ్‌ను ప్రవేశపెట్టాలని, పట్టణ ఆస్తులపై పరిమితి విధించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి పిలుపుమేరకు నేడు రాష్ట్రంలోని పలుప్రాంతాలలో ప్రదర్శనలు, బహిరంగ సభలు జరిగాయి

మంగళగిరిలో

ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి పిలుపు మేరకు మంగళగిరిలో తాలూకా కమ్యూనిస్టు సమితి, వ్యవసాయ కార్మిక సంఘం, పట్టణ కమ్యూనిస్టు సమితి, చేనేత కార్మిక సంఘం, మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ ల నాయకత్వాన నియ్యం మందిరో ప్రదర్శన జరిగింది

ప్రదర్శనగా వెళ్ళి వ్యాపారులకు తాలూకా మున్సిపల్ సెక్రటరీకి అందించిన మెమొరాండంలో వెంటనే భూసంస్కరణలు అమలు జరపాలనీ అహోరాత్రాలు దోపిడీ వ్యాపారం జరగకుండా చేయాలనీ, నియ్యం కార్డు వర్తతిపై ఎరువులు అందించాలనీ పేద ఇళ్ళ యిండ్ల స్థలాలు యివ్వాలనీ చిన్న కాకాని చెరువులో యిండు వేసుకున్నవారికి వ్రత్యామ్నాయ స్థలాలు చూపించాలని కోరారు.

ప్రదర్శన అనంతరం జరిగిన సభకు శ్రీ యార్లగడ్డ సుబ్బారావు అధ్యక్షత వహించారు. సభలో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నాగళ్ళరామకృష్ణయ్య పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ విద్యున నాగభూషణం, మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ చిత్రా సూర్యనారాయణలు దేశపరిస్థితులు, వ్రజల సమస్యలపై ఉపన్యసించారు. (మిగ)

గుడివాడలో

అధిక ధరలను నిరసిస్తూ తాలూకా కమ్యూనిస్టుసమితి అధ్వర్యాన స్థానిక హైస్కూలు సెంటర్‌లో ఈరోజుసాయంత్రం బహిరంగసభ జరిగింది సభకు పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ ఉప్పంపాటి చిన్నారావు అధ్యక్షతవహించారు జిల్లా పార్టీ నాయకులు శ్రీ ఇ. యస్. ఆర్, ఆంజనేయ శాస్త్రి, శ్రీ అల్లూరి సీతారామయ్యలు ప్రసంగించారు

వాటర్‌గేట్ టేప్‌లను విక్సన్ చెరపలేదట

వాషింగ్టన్, జనవరి 19

వాటర్‌గేట్ టేపులో కీలకమైన దాదాపు 18 నిముషాల సంభాషణను అధ్యక్షుడు విక్సన్ యాదృచ్ఛికంగా గాని, ఉద్దేశ్య పూర్వకంగా గాని తుడిచివేయలేదని వైట్ హౌస్ విన్న ప్రకటించింది

అంటే తన వాదనను బలపరిచేందుకు నిర్దిష్టమైన ఆధారాలను వైట్‌హౌస్ చెప్పలేకపోయింది ఉద్దేశ్య పూర్వకంగా ఆ సంభాషణను టేప్ మంచి తుడిచి వేశారని ప్రాసిక్యూటర్ వర్గాలు, పెద్దచట్రికలు, నిపుణులు అంటున్నారు.

ఆ కీలకమైన టేప్ దగ్గర కొద్దగల అవకాశం ఉన్నవారు ఐదుగురేనని విక్సన్ ప్రత్యేక సహాయకుడు స్టీవెన్ బాత్ విక్సన్ కోర్టులో చెప్పారు. గత అక్టోబర్ 1 వ తేదీన ఒక టేప్ అందినట్లు అయిన వంతకం ఉన్న దీనిని చూడగా "అది ఆ సంతకం కాదు కనీసం అలాలేదు" అని బుల్ అరిచాడు. కోర్టులోవికాలు విస్తుపోయాడు.

ఆయిల్ టాంకర్ ప్రమాదం

న్యూ ఓర్లియాన్స్(లూయిజియానా), జనవరి 19

నిన్న మిస్సిసిపి నదిలో పశ్చిమ ఉత్తర నౌకతో ఢీకొన్న ఒక ఆయిల్ టాంకరు పేలిపోయింది. 18వేల టన్నుల పూర్తి ఆయిలుతో వుంది

రైల్వేలలో 10 గంటల పని : అధికారుల వివరణ

న్యూఢిల్లీ, జనవరి 18

ప్రయాణీకుల రైళ్లలో పనిచేసే లోకోరన్నింగ్ సిబ్బందికి వీక్లీరెస్టుకుంటే 10 గంటలపని దినాన్ని అమలుపరచనున్నట్లు అధికారులు ప్రకటించారు సవరణలను తీసుకువెళ్ళే గూడ్సుట్రెయిన్‌లోని లోకోరన్నింగ్ సిబ్బందికి 10 గంటలపనిదినాన్ని ఈ సంవత్సరం మధ్యలో ప్రవేశపెడతారు

లోకో రన్నింగ్ సిబ్బంది ఇబ్బందులు వరిశీలన సంఘం సమావేశంలో రైల్వే అధికార్ల ప్రతినిధులు పై విషయం తెలియజేశారు ఈ కమిటీకి రైల్వేడివ్యూటీమంత్రి శ్రీ కురేషీ అధ్యక్షులుగా ఉంటున్నారు.

10 గంటల పని దినాన్ని ఇంకా ముందుగానే ప్రవేశపెట్టగల్గునని కార్మిక ప్రతినిధులు చెప్పారు

ఈ కమిటీ రేపు కూడా సమావేశమౌతుంది

1971 డిసెంబరు 1 నుంచి 3 సంవత్సరాలలోపల 10 గంటల పని దినాన్ని క్రమంగా ప్రవేశపెట్టడం జరుగుతుందని రైల్వే అధికార్లు ప్రకటించారు.

రైల్వే ఉద్యోగులకు అడ్వాన్సులు

విజయవాడ, జనవరి 19

మూడవ వేతన సంఘం సిఫార్సులకిందికి వచ్చే రెండు, మూడు తరగతుల ఉద్యోగులకు రు. 150, నాల్గవ తరగతి సిబ్బందికి రు. 100 అడ్వాన్సులను రైల్వే బోర్డు మంజూరు చేసింది.

గత ఏడాది జనవరి 1 నుండి ఈ ఏడాది వరకూ వర్తించులోఉన్నవారికి ఈ అడ్వాన్సు జనవరి నెలాఖరులోగా వస్తుంది దక్షిణ మధ్య రైల్వే వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ పి దేశింగరాజు ఈ విషయం నేడు తెలిపారు అడ్వాన్స్‌కైడిమాండ్ చేస్తూ రైల్వే బోర్డుకూ నిజాంబాద్‌లోని జనరల్ మానేజరర్‌కూ అంతకుముందు వర్కర్స్ యూనియన్ టెలిగ్రాంలు పంపింది.

వర్కింగ్ జర్నలిస్టులకు మూడవ వేతన సంఘం

కొచ్చిన్, జనవరి 19

వర్కింగ్ జర్నలిస్టులకు సాధ్యమైనంత త్వరలో మూడవ వేతన సంఘాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె వి రఘునాథరెడ్డి నేడిక్కడ వెల్లడించారు

వేతన సంఘం చైర్మన్ కోసం ఇతర సభ్యుల కోసం ప్రభుత్వం చేసుకుంటున్నదని ఆయన విలేకరులతో అన్నారు

ప్రస్తుతం అమలులోవున్న గ్రాట్యుటీ చట్టానికి సంబంధించి ఇటీవల కార్మిక మంత్రుల సమావేశం సూచించిన సవరణలను కేంద్ర కార్మికమంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నదని ఆయన తెలిపారు

బొంబాయిలో జరుగుతున్న కార్మికాధ్యక్షుల సమావేశం గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆ విషయం మహారాష్ట్ర ప్రభుత్వం చూచుకుంటున్నదని, తమ మంత్రిత్వశాఖ పరిస్థితిని పరిశీలిస్తున్నదని చెప్పారు

ఢాకా, జనవరి 19

ఆంధ్రసమాజ్ తాంత్రిక్‌పక్ష్ విజయం మేరకు నేడు ఢాకాలో హర్తాళ్ జరిగింది వ్యాపారం వరకు ఎక్కడా ఎలాంటి అశాంతియేయ పరిణామాలు జరగలేదు.

హింసాకాండకు పాల్పడేవారిపై చర్యలు

—బంగ్లా ప్రధాని హెచ్చరిక

ఢాకా, జనవరి 18

విదేశీయులెండ్ల సహాయంతో ప్రభుత్వ కార్యకలాపాలను భగ్నం చేయడానికి ప్రయత్నిస్తున్న పెద్ద పెద్దపెద్ద ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని పెద్దపెద్దపెద్ద హింసాకాండతో ప్రభుత్వం సహనం కోల్పోయిందని బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రహ్మాన్ నేడిక్కడ హెచ్చరించారు.

"హింసాకాండ వల్ల విధ్వంసాలు జరిగాయి హింసాకాండతో ప్రభుత్వం సహనం కోల్పోయింది. ఇక ఏమాత్రం ఉపేక్ష వహించబడదు" అని ఆయన హెచ్చరించారు.

అవామీలీగ్ ద్వైవార్షిక మహాసభను ప్రారంభిస్తూ ఆయన అలా హెచ్చరించారు.

1971 యుద్ధంలో బంగ్లాదేశ్ విముక్తికోసం అమరులైనవారిలో 1400 మంది భారత సైనికులకు ఆయన శ్రద్ధాంజలి ఘటించారు

రక్తంతో వునీతమైన భారత - బంగ్లాదేశ్ సంబంధాలను విచ్ఛిన్నం చేయడానికి యత్నిస్తున్న శక్తులవల్ల జాగరూకత వహించాలన్నారు.

అవామీలీగ్ ద్వైవార్షిక మహాసభకు భారతదేశం, సోవియట్ యూనియన్, రుమేనియా, యుగోస్లావియా, పోలాండ్, హంగరీ, బల్గేరియా, జి డి ఆర్. జపాన్, మలేషియా, వగైరా దేశాలకు చెందిన 21 మంది సౌహార్ద్ర ప్రతినిధులు హాజరయ్యారు.

అవామీలీగ్ అధ్యక్షులుగా కొనసాగవలసిందిగా ముజిబుర్ రహ్మాన్ ప్రకటించారు ఆ పదవిని యావజ్జీవం నిర్వహిస్తే బాగుంటుందని ఆయన అన్నారు. అలాగే అలా ప్రకటించగానే ప్రతినిధులంతా ముజిబుర్ రహ్మానే అధ్యక్షులుగా కొనసాగాలంటూ గట్టిగా వినాదా లిచ్చారు.

బంగ్లా వాణిజ్య మంత్రి కామరుజ్జమాన్ పేరును అవామీలీగ్ అధ్యక్ష పదవికి సూచించారని తెలుస్తున్నది

పార్టీలో ఉన్న ద్రోహులను బహిష్కరించవలసిందిగా ముజిబుర్ తమ పార్టీకార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు

ద్రోహులన్నా పాములన్నా, మొసళ్లన్నా తనకు అవరిమితమైన భయమనీ, అందులో ముఖ్యంగా ద్రోహులంటే మరీ భయమని ఆయన అన్నారు, అలా భయపడడానికి కారణం ద్రోహులు, పాములు, మొసళ్లు తిరుగుదాడికి దిక్కుతోచక తప్పించుకుని పోవడమేనని ఆయన అన్నారు.

టాల్‌స్టాయ్ రచనలు దగ్ధం

వెస్ట్‌పూల్, (వేల్స్) జనవరి 19

ప్రపంచ ఎఖ్యాత సోవియట్ నవలా కారుడు లియో టాల్‌స్టాయ్‌కి చెందిన అమూల్యమైన పత్రాలు, చిత్రాలు గత రాత్రి అగ్ని పాలయ్యాయి

ఇక్కడికి దగ్గరలో ఆయన ముని మేనల్లుడు కౌంట్ నికోలాయ్ టాల్‌స్టాయ్ భవనంలో నిన్న అగ్ని ప్రమాదంజరిగింది

"అతిదారుణమైన నష్టం ఏమంటే టాల్‌స్టాయ్ జరుపుదామికి చెందిన వర్ణచిత్రాలు, చేతిరాత పత్రాలు; ఫొటోలు ధ్వనిమయ్యాయి వీటిలో 17 వశతాబ్దం నాటివి కూడా ఉన్నాయి ఆ నష్టం మీరిక పూడ్చలేదు" అని కౌంట్ నికోలాయ్ ఆవేదనతో చెప్పారు.

బ్రిటన్‌లో 1400సం॥ నాటిదీ భవంతిసగం కరంతోనే నిర్మించబడింది. అగ్నిప్రమాదం జరిగినవుడు కౌంట్ జరుపుదాం ఇంట్లోలేడు ప్రమాదంలో మొత్తం నష్టం దాదాపు రు 8,30,000ఉంటుంది

సైగల్ వర్ధంతి

బొంబాయి, జనవరి 19

ప్రఖ్యాత గాయకుడు కె. యల్. సైగల్ 27 వ వర్ధంతిని నేడిక్కడ సినిమా పరిశ్రమవారు జరిపారు.

బొంబాయి టెలివిజన్, రేడియోలలో ఆయన పాటలుప్రసారం చేశారు.

(మిగతా 5 వ పేజీలో)

విశాలాంధ్ర 20-1-74

విశాలాంధ్ర

1974 జనవరి 20 ఆదివారం

గవర్నర్ ప్రసంగం

పదిహేను నెలల విరామానంతరం సమావేశమైన రాష్ట్ర శాసనసభల ముద్దేశించి గవర్నర్ శ్రీ కె. బి. గజేంద్ర గడ్కర్ చేసిన ప్రసంగంలో ప్రజాజీవితాన్ని ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి ప్రభుత్వం తీసుకోదల్చిన చర్యల ప్రస్తావనగాని, రాష్ట్రాభివృద్ధికి అవసరమైన శాంతిని, ఆర్థిక విధానాల ప్రవృత్తిగాని లేకపోవడంయాదృచ్ఛికం కాదు. ప్రభుత్వాధినేత ఈ అంశంపై స్పష్టమైన, నిర్దిష్టమైన విధానాలు లేనప్పుడు యిక వాటికొరకు ఈ ప్రసంగంలో అవకాశం కల్గుతుంది. విధానపరమైనదిశ, లక్ష్యం లుప్తమైనప్పుడు యిలాంటి ప్రసంగాలు ఆశలవల్లింపు, ఆశయాల పునశ్చరణగా మిగుల్తాయి. అలాంటిదే ఈ ప్రసంగం కూడా.

భూ సంస్కరణలకు సంబంధించి 1972 లో రాష్ట్ర శాసనసభల ఆమోదం పొందిన గరిష్ఠ పరిమితుల శాసనం అమలుకు సంబంధించి కేంద్రం సూచించిన మార్పులు కొన్నింటిని సవరణలు యిదే సమావేశంలో ప్రతిపాదించనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు పదవీ స్వీకారానంతరం అనేక సందర్భాల్లో ప్రకటించారు. కాగా ఈ సవరణలు అలాంటి సవరణల్లకై బిల్లు ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఆశిస్తున్నట్లు మాత్రమే గవర్నర్ ప్రసంగంలో చెప్పబడింది. బియ్యం టోకు వ్యాపారం స్వాధీనం విషయం కనీసం మాత్రప్రాయంగానైనా ప్రస్తావన లేదు. పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలు, వంటనీకి సంబంధించి నిర్దిష్టమైన విధానంకాని, తీసుకోనే చర్యలనుగాని పేర్కొనకుండా శాంతి భద్రతలకు సంబంధించిన అంశంగా మాత్రమే ప్రస్తావించడం జరిగింది.

ఐదవ ప్రణాళిక విషయంలోకూడా అదనపు కేంద్ర సాయాన్నికై మరోసారి విజ్ఞప్తి చేయడం మినహా పెట్టుబడుల ప్రమాణం విషయంలోకాని, యితర అంశాలపైకాని ఖచ్చితంగా రాష్ట్రప్రభుత్వం వైఖరి ఏమిటో తెలుసుకోనేందుకు గవర్నర్ ప్రసంగం తోడ్పడదు. అధ్వాన్నర్ల పాలనాకాలంలో కనీస అవసరాల కార్యక్రమాలతో కలుపుకొని రు. 1277 కోట్ల మొత్తం పెట్టుబడితో ముగుస్తాయి అని రూపొందించబడగా దానిని రు. 1075 కోట్లకు కుదించమని ప్రణాళికా సంఘం ఆదేశించింది. 1965 నుండి సంభవించిపోయిన రాష్ట్రాభివృద్ధిని, ప్రాంతీయ అసమానతల నియంత్రణ అవసరాన్ని దృష్టిలో వుంచుకొన్నప్పుడు ప్రణాళికా సంఘం సూచించిన మొత్తం అభివృద్ధి క్రమాన్ని త్వరితంచేయడం అటుంచి, కనీసం ఆ వున్నకాస్త అభివృద్ధి క్రమాన్ని కొనసాగించడానికికూడా సరిపోదనేది విస్మరించారాంశం. అలాగే మూడవ ప్రణాళికలో 68% నుండి నాల్గవ ప్రణాళికలో 51% కేంద్ర సాయం గణనీయంగా పడిపోయింది. ఈ పరిస్థితుల్లో అదనపు సాయానికై అభ్యర్థనలు మినహా రాష్ట్ర ప్రభుత్వం మరేమి చేయనున్నదో అర్థంకావడంలేదు.

ఆరంభాల పథకంలో పొందుపరచినట్లు వెనుకబడిన ప్రాంతాల సత్వరాభివృద్ధికాని, పారిశ్రామికీకరణ ద్వారా ఉపాధి కల్పనగాని జరగాలంటే ప్రణాళికా, ప్రణాళికేతరరంగాల్లో కేంద్రం చేయమన్న సాయంఎంతో నిర్దిష్టంగాని స్థిరీకరణ అయితే కానిఅందుకు అవసరమైన కేటాయింపులుచేసి, కార్యక్రమాలు చేబట్టడం సాధ్యంకాదు. ఇది జరగనంతవరకు ప్రాంతీయాభివృద్ధి సంఘాల ఏర్పాటు మొదలైనవి చర్చలవల్ల ప్రయోజనం పరిమితంగానే వుంటుంది. ఈ అంశాలనురాష్ట్ర ప్రభుత్వంగుర్తించి అనుకూలమైన చర్చలుతీసుకోవాలి. మౌలికమైనసాంఘిక, ఆర్థిక విధానాలు, ప్రగతిశీలచర్యల అమలుకై ప్రభుత్వం చర్యలుతీసుకొనేట్లు వత్తిడి తీసుకొనిరావడానికి ప్రజలు అవసరతం అప్రమత్తంగా ఆందోళనకు సన్నద్ధులై వుండాలి. గవర్నర్ ప్రసంగం ఆ అవసరాన్ని మరింత స్పష్టంగా గుర్తుచేస్తున్నది. శాసనసభ సమావేశం తొలిరోజున రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన ప్రదర్శనలు, సభలు అందుకు నాంది మాత్రమే.

గుజరాత్ అల్లరుల కారణాలు

మంత్రి ప్రకటన

గాంధీనగర్, జనవరి 18

రాష్ట్రంలోగందరగోళాలకు, హింసాయుత సమస్యలకు తీవ్ర ఆరోపణలు, తీవ్ర మిశ్రమాలు కారణమని గుజరాత్ ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ అమృత్ దేశాయ్ సోమవారం ఒక ప్రకటనలో అన్నారు.

ఈ తీవ్రవాదులకు అదరిపోకుండా ప్రజలను కాపాడి శాంతి పెంపొందించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని శ్రీ దేశాయ్ హామీ యిచ్చారు.

ప్రభుత్వం పరిస్థితికోసం పోలీసుదాడిని తగ్గించి తీవ్ర సమస్యలన్నా తగ్గించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని శ్రీ దేశాయ్ కోరుతున్నారు.

అంతరంగిక భద్రతా మంత్రి శ్రీ ఎం. ఎస్. పటేల్ ఆదివారం ఇద్దరు విద్యార్థులను, తీవ్ర వ్యతిరేక ఆందోళనకారులను పరుగుకు చేయడానికి మంత్రి అనేకసార్లు రెండు ప్రతినిధివర్గాలకోసం నిరీక్షించారు అని ఆయన అన్నారు.

ఇటీవలి వరకూ పరిస్థితి విషమ పరిస్థితిలో ప్రజల్లో ఆహారధాన్యాలకొరతైన కారణాలు దారితీస్తుందని పొత్తరించారు. అభ్యర్థనమేర్పు ఉత్పత్తులను సమానంగా పంపకం ద్వారా ఈ పరిస్థితిని రూపుమాపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జాతీయ ఉత్పత్తుల సమాన పంపిణీ

శ్రీ మోహన్ ధారియా పిలుపు

న్యూఢిల్లీ, జనవరి 19

ఏ రాష్ట్రంలో ఏ తరహా ఉత్పత్తి అయినప్పటికీ సమగ్రం లేకుండా దేశంలో ఉత్పత్తి అయ్యే ఉత్పత్తులన్నింటిని జాతి రాష్ట్రాల సరిహద్దుల నుండి ఎటువంటి ఆటంకాలు లేకుండా కేంద్ర ప్రణాళికాశాఖ సహాయ మంత్రి శ్రీ మోహన్ ధారియా పార్లమెంటులో సమగ్ర అభివృద్ధి పథకాలపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ తెలిపారు.

ప్రభుత్వం పరిస్థితికోసం పోలీసుదాడిని తీవ్రం చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన అన్నారు.

ఇటువంటి పరిస్థితి విషమ పరిస్థితిలో ప్రజల్లో ఆహారధాన్యాలకొరతైన కారణాలు దారితీస్తుందని పొత్తరించారు. అభ్యర్థనమేర్పు ఉత్పత్తులను సమానంగా పంపకం ద్వారా ఈ పరిస్థితిని రూపుమాపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాజకోట్ పోలీసు కాల్పుల్లో 4 గురు మృతి

అహ్మదాబాద్, జనవరి 18

రాజకోట్ నగరంలో నేడు చివరిప్రాంతాలలో రెండవరోజు అల్లర్లను అదుపుచేయడానికి పోలీసులు జరిపిన కాల్పులలో 4 గురు వ్యక్తులు మృతి చెందారు.

అధిక ధరల వ్యతిరేక ఉద్యమం పెద్దఎత్తున కారిస్తున్న గృహదహనాలను రోడ్డు మీద కొందరుమందిపూనుకొన్నారని పోలీసులు తెలిపారు.

అధిక ధరలకు వ్యతిరేకంగా జనసంఘ్ పిలుపునిచ్చిన నేడు నగరంలో బంద్ జరిగింది.

స్థానిక పోలీసులకు శాంతి భద్రతలను కాపాడటంలో పరిస్థితి భద్రత దళాలు, రాష్ట్ర, కేంద్ర రిజర్వు పోలీసులు సహకరిస్తున్నారు అని కార్యదర్శి తెలిపారు.

నగరంలో కనీసం 45 దుకాణాలను మూసివేయడంగాని, తగలబెడ్డడంగాని జరిగింది అని అధికార ప్రతినిధి ఒకరు తెల్పారు.

కర్ఫ్యూ ఆదేశాలలో వున్నప్పటికి ఈ దాడులు జరిగాయని తెల్పారు.

ఇప్పటికి అనేకప్రాంతాలు నిర్జనంగా మారి చేయడానికి పూనుకొన్న దాదాపు 2 వేల మంది ప్రజా సమూహాన్ని పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు.

ఈ తరుణాన పోలీసులు జరిపిన లాఠీ దాడిలో 10మంది గాయపడ్డారు, గుంపులు రాళ్ళు రువ్వగా 11 మంది పోలీసులు గాయపడ్డారని నిరీక్షకులు ఆరోపించినప్పటికి 6గురుమాత్రమే పోలీసులు అరెస్టు చేసినట్లుగా అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

అక్కోట్ పరిసరాల గల గోండాలో కూడా గృహదహనాలు జరిగినట్లు వార్తలు అందాయి.

జనవరి 16 నుండి ఇప్పటివరకు అధిక ధరల వ్యతిరేక ఆందోళనలో 18 మంది మృతిచెందడం జరిగింది.

సాదత్ తో కిసింగర్ చర్చలు

అల్జీర్స్, జనవరి 19

అమెరికా విదేశాంగ శాఖ మంత్రి హెన్రీ కిసింగర్ మంగళవారం అధ్యక్షులు సాదత్‌తో నేరుగా 90 నిముషాలపాటు చర్చలు జరిపారు.

ఎస్కిమోయియాలో కాల్పుల విరమణను పటిష్టం చేయటానికి అమెరికా కాపు నేరు గలిగిందంటూ చెప్తుందని కిసింగర్ సాదత్‌కు తెలియ చేశారు.

ఈ వారంలో సిరియా వాయకులతో చర్చలు

అల్జీర్స్, జనవరి 18

సిరియా రంగంలో ఇజ్రాయిల్, సిరియా సైన్యాల మధ్య సర్వజన నిమారణ విషయంపై ఈ వారంలో సిరియా వాయకులతో సంప్రదింపులు ప్రారంభించగలమని డాక్టర్ కిసింగర్ నేడిక్కడ తెలియజేశారు.

టెల్‌అవీవ్‌లో ఇజ్రాయిల్ ప్రధాని గోల్డా మీర్‌తో సంప్రదింపులు ముగించుకొని నేడిక్కడికి వచ్చిన కిసింగర్ విలేకరులతో మాట్లాడుతూ పై విషయాన్ని తెలిపారు.

వాల్డీమ్ హద్దం

బి. రా. సీ. జనవరి 18

నూయిజర్సంగరంలో వైన్యాల ఇనసంహరణపై తీజిస్తు, ఇజ్రాయిల్‌ఆధ్యక్షుడిగిన ఉన్నంపంట్టి బి. రా. వ ప్రధాన కార్యదర్శి వాల్డీమ్ హన్నాన్ని వెల్లడించారు.

పశ్చిమాసియా సమస్యపై బి. రా. సీ. భద్రతామండలి ఆమోదించిన తీర్మానాల అమలుదిశగా యిరు ప్రధాన కర్తలు అని అయిన ఒక ప్రకటనలో తెలియ చేశారు ఈ ఒప్పందాన్ని అమలు చేయటానికి నూయార్కంలోగల బి. రా. సీ. పరిశీలక దళాలు అవసరమైన సహకారం చేయగలవని అన్నారు.

సచివాలయం ముందు ఉద్యోగుల ధర్నా

హైదరాబాద్, జనవరి 18

ఉద్యోగులు, టీచర్లు, కార్మికులకు వరిచి 28 యూనియన్లు, అసోసియేషన్లు అధ్యక్షుడు రాజు సచివాలయం ముందు ప్రదర్శన ప్రభుత్వోద్యోగులలో సమానంగా పని కాలపరిమితి అమలు, జీతాలకు రివిజన్ చేయాలని ధర్నా జరిగింది.

మధ్యలో కార్మికులకు ఉద్యోగులు ఎలా కార్మిక సమస్యలు ప్రసంగించారు.

చెప్పినదాన్ని కాగితాలుగుంచిని, రోజు దినపత్రికలలో పరిధి కార్యాలయం ముందు ప్రదర్శనలు జరుపుతూనే పని ఎంప్లాయీస్ కార్యాలయ తమతితెలియ పరిచారు.

అకిడిడు సేట్ బ్యాంకి బ్రాంచి వార్షికోత్సవం

అకిడిడు, జనవరి 18

పరిశ్రమ స్టేట్‌బ్యాంకు బ్రాంచి శుక్రవారం వార్షికోత్సవం యిగిన. ఎ. పి. ఎస్. శ్రీ జి. యస్. రెడ్డి అధ్యక్షతన ప్రసంగించారు. బ్యాంకు కార్యకలాపాలు సమర్థంగా నిర్వహించినందుకు కార్మికులకు ప్రశంసలు అందించారు. కార్మికులు కూడా బ్యాంకు అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా

చంద్రజిత్‌యాదవ్‌చే విడుదల

న్యూఢిల్లీ, జనవరి 18

ఉత్తర ప్రదేశ్ శాసనసభకు ఫిబ్రవరిలో జరుగనున్న ఎన్నికలలో పోటీచేసే కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను కేంద్ర ఎన్నికల కమిటీ విడుదలచేసింది. మొత్తం 425 స్థానాలకు గాను 378 స్థానాలకు కేంద్ర ఎన్నికల కమిటీ అభ్యర్థులను ఎంపిక చేసింది.

కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెస్‌పార్టీ కలసి పనిచేస్తున్న ఎన్నికల ఒప్పందాన్ననుసరించి కమ్యూనిస్టుపార్టీ 24 స్థానాల్లో పోటీచేస్తుంది.

మిగిలిన 14 సీట్లకు అభ్యర్థులను ఎంపిక చేసే అధికారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణకు యివ్వడం జరిగింది. ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శంకర్‌దయాళ్ శర్మతో సంప్రదించి 14 మంది అభ్యర్థులను ముఖ్యమంత్రి నిర్ణయిస్తారు.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు.

కమ్యూనిస్టుపార్టీ 22 స్థానాలలో పోటీ చేస్తుందని, మరో పది స్థానాలలో రెండు పార్టీల పోటీ జరుగుతుందని శ్రీ యాదవ్ తెలిపారు.

ఈ పది స్థానాల్లో, నాథనగుడాబాజిల్లాలో, నాథనగు గాజీపూర్‌జిల్లాలో ఒకటి హమీర్‌పూర్‌జిల్లాలో, ముజఫర్‌పూర్‌జిల్లాలో ఒకటి వున్నాయి.

బి. కె. డి, ముస్లిమ్‌లీగ్, పంయ్యా సోషలిస్టుపార్టీల కూటమిని యింకా అభివృద్ధిపరిచేందుకు కృషిచేస్తామని గాను ఈ పది స్థానాల మినహా మిగతా అన్నిటిలో పరస్పరం పరిగణనకోవటానికి కాంగ్రెస్ కమ్యూనిస్టుపార్టీలు అంగీకరించాయని ఆయన అన్నారు.

ప్రస్తుతం కాపున సభ్యులుగావున్న 100 మందికి టిక్కెట్టును నిరాకరించడం జరిగింది.

శ్రీ బహుగుణ మంత్రివర్గంలోని సభ్యులందరికీ టిక్కెట్లు యిచ్చారు. అయితే శ్రీ త్రిపాఠి మంత్రివర్గంలో మంత్రులుగావున్న 9 మందికి టిక్కెట్లు నిరాకరించబడ్డాయి.

ఇద్దరు కేంద్రపభ సభ్యులు శ్రీయుతులు బహుగుణ, రామ్‌కుంద్రదీక్షిత్, 2 మంది కాపునేతలు సభ్యులకు పోటీచేయటానికి అనుమతి యిచ్చారు.

మొదటిలో 40 మంది ముస్లిం అభ్యర్థులు, ఇరుగురు క్రిస్టియన్లు, 25 మంది మహిళలు, 45 మంది యువకులు, 60 మంది స్వాతంత్ర్య యోధులు, 8 మంది ఐ. ఎన్. టి. యు. సి. వాయకులు వున్నారు.

వివిధ రాజకీయ పక్షాల మధ్య సర్దుబాటు చేయడానికి ఈ వారంలో సిరియా వాయకులతో సంప్రదింపులు ప్రారంభించగలమని డాక్టర్ కిసింగర్ నేడిక్కడ తెలియజేశారు.

టెల్‌అవీవ్‌లో ఇజ్రాయిల్ ప్రధాని గోల్డా మీర్‌తో సంప్రదింపులు ముగించుకొని నేడిక్కడికి వచ్చిన కిసింగర్ విలేకరులతో మాట్లాడుతూ పై విషయాన్ని తెలిపారు.

వాల్డీమ్ హద్దం

బి. రా. సీ. జనవరి 18

నూయిజర్సంగరంలో వైన్యాల ఇనసంహరణపై తీజిస్తు, ఇజ్రాయిల్‌ఆధ్యక్షుడిగిన ఉన్నంపంట్టి బి. రా. వ ప్రధాన కార్యదర్శి వాల్డీమ్ హన్నాన్ని వెల్లడించారు.

పశ్చిమాసియా సమస్యపై బి. రా. సీ. భద్రతామండలి ఆమోదించిన తీర్మానాల అమలుదిశగా యిరు ప్రధాన కర్తలు అని అయిన ఒక ప్రకటనలో తెలియ చేశారు ఈ ఒప్పందాన్ని అమలు చేయటానికి నూయార్కంలోగల బి. రా. సీ. పరిశీలక దళాలు అవసరమైన సహకారం చేయగలవని అన్నారు.

సచివాలయం ముందు ఉద్యోగుల ధర్నా

హైదరాబాద్, జనవరి 18

ఉద్యోగులు, టీచర్లు, కార్మికులకు చెందిన 28 యూనియన్లు, అసోసియేషన్లు అధ్యక్షుడు రాజు సచివాలయం ముందు ప్రదర్శన ప్రభుత్వోద్యోగులలో సమానంగా పని కాలపరిమితి అమలు, జీతాలకు రివిజన్ చేయాలని ధర్నా జరిగింది.

మధ్యలో కార్మికులకు ఉద్యోగులు ఎలా కార్మిక సమస్యలు ప్రసంగించారు.

చెప్పినదాన్ని కాగితాలుగుంచిని, రోజు దినపత్రికలలో పరిధి కార్యాలయం ముందు ప్రదర్శనలు జరుపుతూనే పని ఎంప్లాయీస్ కార్యాలయ తమతితెలియ పరిచారు.

కాంగ్రెస్ అధ్యక్షునితో చంద్రజిత్‌యాదవ్ భేటీ

న్యూఢిల్లీ, జనవరి 18

యుపి కాంగ్రెస్ ఎన్నికల్లో సీట్ల పద్దతులు ఖరారు చేయడానికి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శంకర్ దయాళ్ శర్మతో శ్రీ చంద్రజిత్ యాదవ్ నేటి సాయంత్రం సమావేశం అయ్యారు.

తమ్మిలాల్ కాంగ్రెస్ శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఎమ్మెల్యేల

ఉర్దూకు సముచిత స్థానం యివ్వాలి

ప్రధానికి భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లేఖ

మన జాతీయ జీవనంలో ఉర్దూ భాషకు గల ప్రధానమైన స్థానాని కనుగుణంగా, దానికి రాజ్యాంగంలోని ఆర్టికల్సు 345 347 లో పేర్కొన్న ప్రకారం అధికార గుర్తింపు యివ్వాలని ప్రధానికి వ్రాసిన ఒక లేఖలో భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వర రావు డిమాండ్ చేశారు.

గత డిసెంబరు 12 న ఆయన వ్రాసిన లేఖలో లిఖితమైనది.

ఉర్దూను, ప్రత్యేకంగా హిందీ మాట్లాడే రాష్ట్రాల్లో అధికార గుర్తింపు యివ్వే పని వ్యవస్థను పరిష్కరించటానికి ఈ సమస్యను సీరియస్‌గా తీసుకోవటానికి ఈ లేఖ వ్రాస్తున్నాను.

హిందీ మాట్లాడే రాష్ట్రాల్లో ఉర్దూను తగిన స్థానం యివ్వాలని ఉర్దూ మాట్లాడే ప్రజలు చేస్తున్న డిమాండ్ మనకు తెలిసినదే.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 345 ప్రకారం "అన్ని లేదా ఏవైనా కొన్ని పాలనావసరాలకు రాష్ట్రంలోని ఏదైనా ఒక లేక ఎక్కువ భాషలను లేక ఆ రీయ భాషా పాందిన గానీ ఒక రాష్ట్ర శాసనసభ శాసనీయ్య ఎంచుకొన వచ్చును" (వక్కాణింపు మాది.)

రాజ్యాంగంలోని ఆర్టికల్ 347 ప్రకారం "ఒక రాష్ట్రంలోని తగిన సంఖ్యలో గల ప్రజలు తాము మాట్లాడే భాషను రాష్ట్రం గుర్తించాలని చేసే డిమాండ్, రాష్ట్రపతికి సంతృప్తికరిగిందినచో, అటువంటి భాషను ఆ మొత్తం రాష్ట్రంలో లేదా ఆ రాష్ట్రం భాగ ఏదో భాగంలోగానీ తాను నిర్దేశించిన వ్యవహారాలకు గుర్తించాలని అడేశించవచ్చు" (వక్కాణింపు మాది).

ఈ అవకాశాలను అనుసరించి పెట్టాలని మా పార్టీ నిరంతరం వత్తిడి చేస్తూ వచ్చింది భాషా పైనారిటీ సమస్యను హక్కులను కర్గించగల ఈ అవకాశాలు అడవులతో ప్రమేయంగానే మిగిలిపోయాయి. ఈ రెండు ఆర్టికల్స్‌ద్వారా ఒక భాషను "ఒకటి లేక మొత్తం పాలనా వ్యవహారాలకు, మొత్తం రాష్ట్రం లేదా రాష్ట్రంలోని ఏదో ఒకభాగంలో ఉపయోగానికి అధికార భాషగా" గుర్తించే అవకాశాలున్నాయి

ఉర్దూ, ప్రత్యేకంగా హిందీ మాట్లాడే రాష్ట్రాల్లోని, పాలాపంది ప్రజలకు మాతృ భాషగా వుంది. ఉత్తరప్రదేశ్ మొత్తంలో 12 శాతం, బీహార్, మధ్యప్రదేశ్ మరియు రాజస్థాన్‌లో కొద్దిగా తక్కువ వుండవచ్చు కాని ఈ రాష్ట్రాల్లోని కొన్నిజిల్లాలు తాలూకాలు, మరియు పట్టణాల్లో వీరు చాలా ఎక్కువ అనగా సుమారు 50 శాతం అంత కన్నా ఎక్కువగానే వున్నారు ఇటువంటి ప్రాంతాల్లో పరిపాలనా వ్యవహారాలకు మరియు కొన్ని నిర్దిష్టమైన అధికార కార్యకలాపాలకు ఉర్దూను వాడటానికి ఉర్దూను అధికారభాషగా గుర్తించాలి

ఇది ఈ డిమాండ్‌లోని న్యాయసమ్మతమైన అంశం దీనిని పక్షపాతమని అని పిలవటం సమంజసంగా వుంటుంది

తెలుగును అధికారభాషగా ఆంధ్రప్రదేశ్ అధికార భాషాపట్టంద్వారా గుర్తించటం జరిగింది. ప్రభుత్వం ఎన్నికల్సులు నిర్దేశించే అధికార కార్యకలాపాలకు ఉర్దూనుకూడా వినియోగించటానికి కూడా ఈ పట్టంలో అవకాశం కల్పించబడింది ఈ అవకాశంకూడా అంతగా సంతృప్తికరంగాలేదు. కాని ఇది "రాష్ట్రంలోని ఏదో ఒక లేదా ఎక్కువ భాషలు..... .. మొత్తం లేదా ఏదో ఒక అధికార కార్యకలాపాలకుపయోగపడుతోవచ్చు"ననే రాజ్యాంగంలోని ఆర్టికల్ 345 లో గల అవకాశాలను పూర్తిస్తుంది

ముఖ్యావసరం

ఉర్దూ మాట్లాడే ప్రజల ముఖ్యమైన డిమాండ్ ఉర్దూను అధికారియతంగా గుర్తించటానికి, రాజ్యాంగంలో ఆర్టికల్ 345 లో సూచించినట్లుగా నిర్దిష్ట ప్రాంతాల్లోని పరిపాలనా వ్యవహారాల్లో ఉర్దూ పనియోగానికి అధికార భాషా పద్దంలో అవకాశమైనా కల్పించాలి లేదా ఆర్టికల్ 347 లో చెప్పబడినట్టు రాష్ట్రపతి ఆదేశంగానైనా అధికార గుర్తింపు యివ్వటం ముఖ్యావసరం

విద్యావ్యవస్థల్లోనూ పబ్లిక్ పరీక్షను పరీక్ష లోనూ యింకా ఉండువరకు అనేక విషయాల్లో ఉర్దూకు తగిన స్థానం కల్పించడానికి కూడా యిది అవసరం తమ స్వంతభాషలోనే ప్రభుత్వ కార్యకలాపాలను నిర్వహించుకోవటానికి, ప్రజలకు దగ్గరగా చేరగల ప్రజాతంత్రయుత పరిపాలనా అవసరాలకు కూడా యిది ముఖ్యం

అందువల్ల మేము కేంద్ర ప్రభుత్వాన్ని వ్యక్తిగతంగా మిమ్మల్ని కోరేదేమంటే ఉర్దూ మాట్లాడే ప్రజల న్యాయసమ్మతమైన డిమాండ్‌ను తక్షణమే పరిశీలించాలి మన దేశపు జీవనంలోనూ మన దేశ లౌకిక రాష్ట్రాల పరిధిలోనూ ఉర్దూకు గల ప్రాముఖ్యత కనుగుణంగా ఆర్టికల్ 345 మరియు 347 ప్రకారం అధికార గుర్తింపు యివ్వటానికి తగిన చర్యలు తీసుకోవాలి

ఉర్దూ భాషకు రక్షణ యివ్వాలని మా పార్టీ కేంద్ర కార్యవర్గం 1967 సెప్టెంబరులో చేసిన తీర్మానంలోని తత్సంబంధమైన అంశాలను నేను యిక్కడ పొందుపరచదల్చినాను అందులో మా నిర్దిష్టమైన సూచనలు వివరించి

ఐద్వాయి

నిర్దిష్టమైన సూచనలు

ఉర్దూభాషా రక్షణకై 1967 సెప్టెంబరులో భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం ఆమోదించిన తీర్మానంలోని భాగం

రాజ్యాంగంలోని వివిధ షెడ్యూలులో ఉర్దూ మనదేశంలోని 15 భాషలలో ఒకటిగా పేర్కొనబడింది అయినప్పటికీ 20 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఉర్దూను అభివృద్ధిపరుచటానికిగానీ ఉర్దూ మాట్లాడే ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించటానికిగానీ నిర్దిష్టమైన, అనుకూలమైన చర్యలు ఏమీ తీసుకోలేదు ఇది సహజంగానే అక్షరాలా ప్రజలలో తీవ్ర అసంతృప్తిని కలిగించింది

ఉర్దూ మాట్లాడే ప్రజలు తగినంతగాగల రాష్ట్రాలలోని ప్రభుత్వాలు ఉర్దూ మాట్లాడే ప్రజల హక్కులను రక్షించటానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర కార్యవర్గం కోరుతోంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 347 ప్రకారం ఉర్దూ భాష హక్కులను రక్షించదగిన ప్రాముఖ్య కేంద్ర ప్రభుత్వంపై వుంది

ఇందుకుగాను ఈక్రింద తెలిపిన చర్యలు తీసుకోవాలని కేంద్ర కార్యవర్గం డిమాండ్ చేస్తోంది

1. ఉర్దూ మాతృభాషగాగల పిల్లలకు ప్రాథమిక స్థాయినుండే ఉర్దూ బోధనా భాషగా వుండాలి

2 తగు సంఖ్యలో ఉర్దూ మాట్లాడే ప్రజలు నివసిస్తున్న ప్రాంతాలలో బోధనా భాష ఉర్దూగాక వికండరీ పాఠశాలను ప్రారంభించాలి

3 ఉర్దూ మాతృభాషగా వున్నవారికి విశ్వవిద్యాలయ స్థాయివరకు ఉర్దూ బోధించడానికి తగిన ఏర్పాట్లు చేయాలి

4. ఉర్దూమాట్లాడే ప్రజలు తగినసంఖ్యలో గల ప్రాంతాల్లో కోర్టులలోనూ, ఆఫీసులలోను ఉర్దూలో వ్రాసిన దరఖాస్తులను స్వీకరించాలి

